

నన్ను కొట్టిన దెబ్బలు భారతదేశంలో బ్రిటిష్ పాలన యొక్క శవపేటికకు చివరి అచ్చులు

- లాలా లజపతి రాయ్

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 09 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 06-09-2020 ) | పేజీలు : 6

janaswaramNEWS | 9642067900


## చెల్లెమ్మ శుభాకాంక్షలు... అన్నయ్య తరుపున సహాయం...



శ్రీకాకుళం ( జనస్వరం ) : పై ఫోటోలో ఉన్న చెల్లిని మీరు సోషల్ మీడియాలో చూసి ఉంటారు. ఈ చెల్లెమ్మ పేరు కొవ్వాడ స్వప్న. పవన్ కళ్యాణ్ గారికి తన నోటితో ఆయన బొమ్మను గీసి శుభాకాంక్షలు తెలుపుతూ ఉన్న వీడియో. తనకు రెండు చేతులు లేకపోయినా పవన్ కళ్యాణ్ గారి మీద ఉన్న అభిమానంతో డ్రాయింగ్ వేసి పవన్ కళ్యాణ్ గారి మన్నలను పొందింది. వివరాల్లోకి వెళ్తే తనది శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం, నయారాలవలస గ్రామం. తన నాన్న పరమపదించారు. అమ్మ అనారోగ్యంతో మంచాన ఉంది. ( వివరాలు 4 లో )

## జనసేనాని జన్మదిన వేడుకల్లో ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు దాదాపుగా రూ. 40 లక్షల సహాయం

★ 3 గురు మృతి

★ 4 గురికి స్వల్ప గాయాలు

న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన కార్యక్రమాన్ని ఆనందంగా చేసుకోవాలనే తలంపుతో ఆ ఏర్పాట్లలో ఉండగా దురదృష్టవశాత్తూ విద్యుత్ షాకుతో ముగ్గురు జనసైనికులు దుర్మరణం పాలవ్వడం అత్యంత విషాదకర సంఘటన. చిత్తూరు జిల్లా శాంతిపురం సమీపంలో చోటు చేసుకున్న ఘటన తెలియగానే శ్రీ పవన్ కళ్యాణ్ గారు, జనసేన నాయకులు, జనసైనికులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని జనసైనికులు, పవన్ కళ్యాణ్ గారు, జనసేన నాయకులు ముందుకు రావడం జనసేన అంతా ఒక కుటుంబలా ఉంటుందని నిరూపించారు. ఈ ఘటన వల్ల ముగ్గురు జనసైనికులు శ్రీ రాజేంద్ర, శ్రీ సోమశేఖర్, శ్రీ అరుణాచలం మరణించారు. ( వివరాలు 3 లో )

# సేవా కార్యక్రమాలతో ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు



న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవం సెప్టెంబర్ 2 న సేవా కార్యక్రమాలతో ఘనంగా రెండు దేశ , విదేశ వ్యాప్తంగా జరిగాయి. ఆయనకున్న అభిమానం అలాంటిది మరి. పవన్ కళ్యాణ్ గారికి పూజలు, ఆయన పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సినిమాలలో ఆయనకున్న క్రేజ్ అలాంటిది మరి. సినిమాలలో ఎత్తు ఫల్లాలను చూశాడు. విజయాలు వచ్చినపుడు పొంగిపోలేదు, అపజయాలు వచ్చినపుడు క్రుంగిపోనూ లేదు. తన పని తానూ చేసుకుంటూ వెళ్ళాడు. సహాయం కోరి వచ్చిన వారికి లేదనలేదు, ఆపద వచ్చిన వారిని వదనూలేదు, మోసం చేసిన వారిని నిందించనూ లేదు, అభిమానులను ఏరోజూ నిర్లక్ష్యం చేయలేదు. ఇలా ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత అభిమానాన్ని చాటుకున్నాడు. తన అందుకేనేమో ఈరోజు పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిత్వాన్ని చూసి ఈరోజు దేశ విదేశాల్లో కోట్ల మంది అభిమానులు అయ్యారు. ఆయనంటే అభిమానించే నాయకులు ఉన్నారు. తన పేరు మీద కరోనా విపత్కర సమయంలో చేసిన జనసేవ కార్యక్రమం ద్వారా ఎందరి జీవితాల్లో వెలుగులు నింపారు జనసైనికులు. వేడుకలకు దూరంగా బాధితులకు అండగా అని చెప్పి ఆక్సిజన్ సీలిండర్లు ఇచ్చిన తీరు అమోఘం .

## 419, 420, 421............. 640+ జనసేన పార్టీ తరుపున పంపిణీ చేసిన ఆక్సిజన్ సిలెండర్లు




న్యూస్ ( జనస్వరం ) : వేడుకలకు దూరంగా కరోనా బాధితులకు అండగా అంటూ జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వారోత్సవాల సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలెండర్లను పంచడం జరిగింది. పవన్ కళ్యాణ్ జన్మదినానికి ముందుగా 421 ఆక్సిజన్ సిలెండర్లను పంచారు. ఆ తర్వాత ఆ సంఖ్య 640+ కు చేరింది. ఇంకా ఆ సంఖ్య అంతటితో ఆగిపోలేదు. పెరుగుతూనే ఉంది. వేడుకలకు దూరంగా.. కరోనా బాధితులకు అండగా అంటూ ప్రారంభమైన జనసేన పార్టీ జనసేవా కార్యక్రమం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం ప్రాణం పోయిన తర్వాత రూ. 15 వేలు ఇస్తే, మేం ప్రాణాలు పోసేందుకు రూ. 10 వేలు వ్యయంతో ఆక్సిజన్ సిలెండర్లు ఇస్తాం అని జనసేన నాయకులు, ( వివరాలు 4 లో )

## జనసేనాని జన్మదిన సందర్భంగా కూలీ పనికి వెళ్తూ పోగు చేసుకున్న డబ్బులతో వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ చేసిన 60 ఏళ్ల సరస్వతి




ధర్మవరం ( జనస్వరం ) : పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానంతో తాను కూలీ పనులకు వెళ్లి సంపాదించిన డబ్బులతో పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు సందర్భంగా అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిలక మధుసూదన్ రెడ్డి గారి చేతుల మీద అనాథ ఆశ్రమంలో చీరలు పంపిణీ చేసిన 60 ఏళ్ల సరస్వతి. వివరాల్లోకి వెళ్తే అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామంలోని సరస్వతి వృత్తిరీత్యా కూలీ పని చేసుకుంటూ జీవనం గడుపుతోంది. సరస్వతి మాట్లాడుతూ నాకు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చాయని, పవన్ కళ్యాణ్ చేసే మంచి పనులు కూడా తెలుసుకున్నాను. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారంలోకి రావాలని కోరుకున్నారు. కరోనా సమయంలో జనసైనికులు చేసిన సేవా కార్యక్రమాలు నన్ను కదిలించాయి. పవన్ కళ్యాణ్ గారి జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారంలోకి రావాలని కోరుకున్నారు. కరోనా సమయంలో జనసైనికులు చేసిన సేవా కార్యక్రమాలు నన్ను కదిలించాయి.పవన్కళ్యాణ్గారి (వివరాలు 3లో)

## లక్ష్మీపతి కుటుంబానికి 4.44 లక్షలు ఆర్థిక సహాయంచేసిన కొత్తపేట జనసైనికులు



కొత్తపేట ( జనస్వరం ) : ఇటీవల అనారోగ్యంతో ఆకాలంగా మృతి చెందిన జనసైనికుడు నల్లా లక్ష్మీపతి కుమారుడు మృతిని తట్టుకోలేక మృతి చెందిన తండ్రి నాగేశ్వరరావు ఈ ఇద్దరి మరణంతో కుదేలైన కుటుంబం లక్ష్మీపతి కి ముగ్గురు చిన్న వయసున్న ఆడపిల్లలు ఆధారం కోల్పోయిన కుటుంబానికి అండగా నిలవాలి, ఆదుకోవాలన్న కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ పిలుపు మేరకు నియోజకవర్గ పరిధిలోని ఉన్న నాలుగు మండలాల జనసైనికులు సుమారు 4 లక్షల 44 వేల రూపాయలు సేకరించి బండారు శ్రీనివాస్ చేతులమీదుగా లక్ష్మీపతి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదసమయంలో లక్ష్మీపతి కుటుంబాన్ని ఆదుకున్న ప్రతీ జనసైనికుడుకి ధన్యవాదములు తెలియజేసారు. నియోజకవర్గంలో ఏ జనసైనికుడుకి ఆపదవచ్చినా ముందు ఉంటానని జనసైనికులు ప్రజలకు ఇబ్బందులు ( వివరాలు 4 లో )

## వర్జీనియా జనసైనికుల సహాకారంతో పాలకొల్లు క్వారంటైన్ లో 800 మందికి నాణ్యమైన ఆహారం అందజేత



పాలకొల్లు ( జనస్వరం) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి 49 వ జన్మదినోత్సవ సందర్భంగా పాలకొల్లులో ఉన్న కోవిడ్ ఆసుపత్రిలో కరోనా 800 రోగులకు నాణ్యమైన ఆహారం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా వర్జీనియా జనసైనికులు కూడా పాలు పంచుకున్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే ( వివరాలు 3 లో )

## సంపాదకీయం

# ఉద్యమాల అడ్డాగా పేరు గాంచిన శ్రీకాకుళంను కిడ్నీ వ్యాధుల గడ్డగా మార్చిన ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి




ఉద్దానం అనగానే ఒకప్పుడు గుర్తుకు వచ్చేవి పచ్చని కొబ్బరి తోటలు, జీడిపప్పు తోటలు, పనస పంటలు, ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ ప్రాంతాన్ని మినీ కేరళ అని కూడా పిలుస్తూ ఉంటారు. కాని కొన్ని దశాబ్దాలుగా ఆ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న సమస్య; 2017 వ సంవత్సరం నుంచి తెలుగు రాష్ట్రాల్లో తరచుగా వినిపిస్తున్న సమస్య – ఉద్దానం నెఫ్రోపతి. నెఫ్రోపతి అనగా చిన్న రక్త నాళాలు లేదా రక్తాన్ని శుభ్రపరిచే మూత్రపిండాలలోని యూనిట్లు దెబ్బతినడం వల్ల ఏర్పడే మూత్రపిండాల వ్యాధి. ఈ వ్యాధి అధిక కాలంగా డయాబెటిస్ ఉండడం చేత కూడా సంభవించే అవకాశం ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఈ వ్యాధి అనేక ప్రదేశాలలో బయట పడుతూ వచ్చింది. అమెరికా, బాల్కన్ ఆగ్నేయ యూరప్ ప్రాంతం, బెల్జియం, చైనా, శ్రీలంక, శ్రీకాకుళం. ఆంధ్ర రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో మరియు ప్రకాశం జిల్లాలోని చీమకుర్తి మండలంలో కూడా ఈ సమస్య ఉన్నదని తేలింది. ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నదని గుర్తించిన ప్రాంతాలలో ఒకటి శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతం. ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఏమీ లేకపోయినా కూడా ఈ ప్రాంతంలో నివసించే వారికి నెఫ్రోపతి రావడం సాధారణం అయిపోయింది. ఈ వ్యాధి బారిన పడి గత రెండు దశాబ్దాలుగా సుమారు 20,000 మంది మృత్యువాత పడ్డారని అంచనా. 2019 లో ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 15,000 మంది కి పైగా ప్రస్తుతం ఈ వ్యాధి బారిన పడి బాధపడుతున్నారని కనుగొన్నారు. ఈ వ్యాధి సోకడానికి గల కారణాలు తెలుసుకొనడానికి ఇంకా శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తూనే ఉన్నా కూడా గత అనుభవాలతో కొన్ని సాధ్యమైన కారణాల వలన ఈ పరిస్థితి సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. అవి నీటిలో అధిక స్థాయి సిలికా ఉండడం చేత, దీర్ఘకాలిక నిర్జలీకరణం (dehydration- శరీరం లో కావాల్సిన మోతాదు కంటే తక్కువ మోతాదు లో నీరు లభ్యమవడం/ఉండడం) వలన, నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్ వాడకం వలన, జన్యు ఉత్పరివర్తనలు (genetical mutations), అధిక పురుగుమందుల వాడకం వలన, నీటిలో భారీ లోహాలు ఉండుట చేత వచ్చే ఆవాకాశాలు ఎక్కువ.

ఈ సమస్య తీవ్రతను 1993 లో మొదటిసారి తెలుసుకున్న ప్రభుత్వాలు ఈనాటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టాయి అనే దాని గురించి మనం కూలంకషం గా పరిశీలిద్దాం.

1993 లో ఈ సమస్య ని గుర్తించిన నాటి నుండి అనేక ముఖ్యమంత్రులు ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించారు. కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు, నందమూరి తారక రామారావు గారు అతి తక్కువ సమయం పాలించిన సంగతి విదితమే. అనంతరం ఆంధ్ర రాష్ట్ర పాలన అంతా కూడా ఇద్దరు ముఖ్యమంత్రుల చేతుల్లోనే ఉంది. నారా చంద్రబాబునాయుడు మరియు వైయస్ రాజశేఖర రెడ్డి. రాజశేఖర్ రెడ్డి గారి మరణం తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు నాలుగు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి గా వ్యవహరించినా ఆయన పాలనలో సంక్షేమ పథకాలకు ఇచ్చిన ప్రాముఖ్యత వేరే విషయాలకు ఇచ్చిన దాఖలా లు లేవు. అయితే 2012 సెప్టెంబర్ లో కిరణ్ కుమార్ రెడ్డి గారి హయాం లో జిల్లాలోని ఉద్దానం ప్రాంతమైన కంచిలి, కవిటి, సోంపేట, పలాస, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం మండలాల ప్రజలను కిడ్నీవ్యాధుల నుండి ఆదుకోవాలని దేశ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు శ్రీకాకుళం ఎంపి కిల్లి కృపారాణి విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన బృందం అసలు శ్రీకాకుళం జిల్లాలో ఎటువంటి ఇబ్బంది కనుగొనలేదు అని వెల్లడించారు. చాలా ప్రస్ఫుటంగా బాధ పడుతున్న ప్రజలని చూసి అయినా సరే ఒక సాధారణ వ్యక్తి కూడా చెప్పగలిగే పరిస్థితి ఉన్నపుడు అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా సర్వే చేసిందో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వెల్లడించాల్సిన వాటిని ఎంత నిర్లక్ష్యంగా వదిలేసిందో ఆలోచిస్తే విస్మయానికి గురి చేస్తుంది. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మంచినీటిని అందిస్తే శ్రీకాకుళం లోని సమస్య పరిష్కారం అవుతుంది అని ఆ గొప్ప ఆంధ్ర వారు ప్రచురించారు. అదే మాదిరిగా సాక్స్ మీడియాలో కూడా "యుద్ధ ప్రతిపాదికన శుద్ధి చేసిన తాగునీటిని అందించి వ్యాధికి శాశ్వత విరుగుడును ప్రభుత్వం కనిపెట్టిందని ఉద్దానం కిడ్నీ సమస్యకు శాశ్వతంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మేలైన తాగునీటి పథకాన్ని ముందుకు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. 2004 అధికారం తర్వాత వైఎస్సార్ దృష్టి పెట్టినా, ఆయన అకాల మరణంతో సమస్య మొదటికి వచ్చింది."

నిజానికి ఈ వ్యాధిని నివారించడానికి గల ప్రక్రియని రాజశేఖర్ రెడ్డి గారు ఆయన హయాంలో మొదలు పెట్టినట్టు దాఖలాలు లేవు. 2004 నుంచి 2009 ఆయన పదవీ కాలంలో ఏ రకమైన చర్యలు తీసుకున్నారో ఆ ఇడుపులపాయకే ఎరుక. ఆయన మరణం తరువాతనే ICMR తో KGH సహకారం తో పరిశోధనా కార్యక్రమాలు మొదలు పెట్టారు. అయినా కూడా ఆ గొప్ప ఆంధ్ర పత్రికలో వారికి నచ్చిన విధంగా గొప్పలు చెప్పకొని దుప్పులు కొట్టుకుంటున్నారు. నిజానికి ఈ వ్యాధికి కారణం ఇంకా ఏ శాస్త్రవేత్తలకు కూడా అంతు చిక్కలేదు. సమగ్ర పరిశోధన చేసి గాని వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన పూర్తి చర్యలు నిర్ధారించలేరు. ఈ సమస్య పై పరిష్కారాన్ని వెతకడానికి సుమారు పది నుంచి పన్నెండు సంవత్సరాలు వ్యవధి పడుతుంది అని డాక్టర్ లు వెల్లడిస్తున్నారు. మినరల్ వాటర్ RO ప్లాంట్ పెట్టి మంచి నీరు అందించినా కూడా అక్కడి ప్రాంతంలో ప్రజలు ఆ రోగం బారిన పడుతున్నారని అక్కడ చికిత్స అందిస్తున్న వైద్యులు సైతం వెల్లడించిన విషయం కూడా అందరికీ విదితమే. అయితే నేలపై పారే నదుల నుంచి సేకరించిన నీటిని పరిశుభ్రం చేసి ప్రజలకు అందించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, అక్కడి ప్రజలు కేవలం భూగర్భ జలాల మీద ఆధార పడి జీవించాల్సిన పరిస్థితి అని వెల్లడించారు. సర్ఫేస్ నీరు వాడడం చేత కొంత మేరకు ఉపశమనం కలిగే అవకాశం ఉండవచ్చు అని డాక్టర్ లు అభిప్రాయపడ్డారు. డైయాలిసిస్ చేయిస్తే సరిపోతుంది అన్నట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం తీరును కూడా అక్కడి డాక్టర్ లు తప్పు పట్టడం చూశాం. డైయాలిసిస్ అనేది ఆఖరి దశలో చేయాల్సిన ప్రక్రియ అని, అసలు ముందు నుంచే వ్యాధి ని పసి గట్టడానికి తగు టెస్టులు చేయిస్తే తక్కువ మోతాదులో మందులు వాడి వ్యాధి ని నయం చేసే అవకాశం ఉండవచ్చు అని వారు అభిప్రాయ పడ్డారు.

### ఉద్దానం సమస్యపై జనసేన ప్రయాణం :

పవన్ కళ్యాణ్ గారు బాధితుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకొనుటకు 2017 జనవరిలో స్వయంగా ఆయన ఆ ప్రాంతానికి చేరుకున్నారు. సుమారు 500 మంది నెఫ్రోపతి బాధితులను ఆయన ఇచ్ఛాపురం మణికంఠ థియేటర్ లో కలుసుకుని వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసైనికులు ఉద్దానం కిడ్నీ వ్యాధి గురించి ఒక డాక్యుమెంటరీ తయారు చేసి ప్రపంచానికి ఈ ప్రాంతంలోని సమస్యల గురించి తెలియపరచడానికి చేసిన ప్రయత్నం. ఈ డాక్యుమెంటరీ ద్వారా జనసేన ప్రపంచానికి తెలియ పరచిన విషయాలు. 12 మండలాల్లో కిడ్నీ వ్యాధి ప్రబలుతున్నట్లు సమాచారం. ఈ వ్యాధి బారిన పడి ఇప్పటికే సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే సుమారు లక్ష మంది ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. తోడు ఉండాలిఇంకొకరు తోడు ఉండాలి. ఉండాలంటే ఆరోజు కూలి వదులుకుని వెళ్ళాలి.2017 జనవరి మొదలుకుని 26 మే 2018 నాటికి అనేక మార్లు అనేక సభలలో అప్పటి ప్రభుత్వాన్ని ఉద్దానం సమస్య మీద దృష్టి పెట్టమని కోరడం, హెచ్చరించడం జరిగినది. అయిన కూడా ప్రభుత్వం నుంచి సరియైన స్పందన లేకపోవడం చేత ప్రకటనల్లో చెప్పిన వాటికి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులకి పొంతన లేనందున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు దీక్ష చేయాలని నిర్ణయించుకున్నారు. దీక్ష సందర్భంగా ఆయన పోరాట యాత్ర మధ్యలో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తూ చేసిన కొన్ని డిమాండ్ లను కింద పొందుపరచడం జరిగినది. అందులో ముఖ్యమైనవి ::

» ఉద్దానంలోని అన్ని గ్రామాల్లోనూ మొబైల్ స్క్రీనింగ్ కేంద్రాల ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలి.

» ప్రతి డయాలిసిస్ కేంద్రంలో కిడ్నీ వ్యాధులకు సంబంధించి శిక్షణ పొందిన ( రీనల్ ) పారా మెడికల్ సిబ్బందిని నియమించాలి. వారానికి ఒకసారి డయాలిసిస్ కేంద్రానికి నెఫ్రోలోగీశత వెళ్ళి వైద్యం అందించాలి.

» డయాలిసిస్ కేంద్రాల సంఖ్య పెంచాలి. ఈ కేంద్రాలకి అనుబంధంగా బ్లడ్ బ్యాంక్ లు ఏర్పాటు చేయాలి.

» డయాలిసిస్ చేయించుకొంటున్న వారు.. ఆ స్టేజ్ కు చేరిన వారి వివరాలు పక్కాగా నమోదు చేయాలి.

» డయాలిసిస్ చేయించుకొనేవారికీ, అన్నీ స్టేజీల్లో ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకీ ఫించను అందించాలి.

» కిడ్నీ వ్యాధితో బాధపడేవారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.

» శుద్ధి చేసిన రక్షిత తాగు నీటిని గడపగడపకీ సరఫరా చేయాలి. అందుకు సంబంధించిన శుద్ధి ప్లాంట్లు పనులు వెంటనే పూర్తి చేయాలి.

» ఉద్దానంలో ఈ వ్యాధి ప్రబలడానికి మూలాలను అన్వేషించే పరిశోధన కేంద్రం తక్షణమే ఏర్పాటు కావాలి.

» కేంద్ర ప్రభుత్వం ఉద్దానం సమస్య తన పరిధిలోనిది కాదు అని తప్పించుకోకూడదు. కేంద్ర ఆరోగ్య శాఖ ఈ అంశంపై దృష్టిపెట్టి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొంటూ తగిన సహాయసహకారాలు ఇవ్వాలి.

» శ్రీకాకుళం జిల్లాలోని ప్రతి ఎమ్మెల్యే ఎంపీ కిడ్నీ రోగుల్ని దత్తత తీసుకుని వారికి తగిన వైద్యం అందుతుందో లేదో ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి.

» కార్పొరేట్ సంస్థలు సీ.ఎస్.ఆర్ లో భాగంగా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకి అవసరమైన సేవాకార్యక్రమాలు చేయాలి.

» ప్రతి కార్పొరేట్ ఆసుపత్రి విధిగా తమ వైద్య సిబ్బందిని, తమ దగ్గర ఉన్న నెఫ్రోలోగీశతలని ఈ ప్రాంతానికి ఎప్పటికప్పుడు పంపించి ఉచితంగా వైద్య సేవలు అందించాలి.

» ఉద్దానం ప్రాంతంలోని ప్రతి ఒక్కరికీ సశాస్త్రీయంగా పరీక్షలు నిర్వహించాలి. వ్యాధి తొలి దశలో ఉన్న వారిని తక్షణం గుర్తించి మందులు ఉచితంగా ఇవ్వాలి.

» శ్రీకాకుళంలో కిడ్నీ వ్యాధులకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ ఆశుపత్రి ప్రారంభించాలి.

» శ్రీకాకుళం రిమ్స్ లో తక్షణమే నెఫ్రాలజిస్టును నియమించాలి.

మొదటి నుండి ఉద్దానం సమస్యపై నిస్వార్థంగా పోరాడుతున్నది ఒక జనసేన పార్టీ మాత్రమే అని గమనించగలరు.

by
Barbaarik
Twitter ID : @Barbaarik

గమనిక : ఈ ఆర్టికల్ ముఖ్యమైన అంశాలు మాత్రమే ఇక్కడ పొందుపరిచాం. పూర్తి సమాచారం కావాలంటే మా వెబ్సైట్ www.janaswaram.com లో చూడగలరు.

### జనసేనాని జన్మదిన వేడుకల్లో ప్రమాద ఘటన

( మొదటి పేజీ తరువాయి )

జనసేన పార్టీ నుంచి అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒక్కో కుటుంబానికి 2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలను సహాయం అందించారు. అలాగే రామచరణ్, అల్లు అర్జున్, వకీల్ సాబ్ టీమ్, మైత్రి మూవీస్, మెగా సూర్య ప్రొడక్షన్ తమ వంతుగా ఆర్థిక సహాయం చేశారు. ఇంకా జనసేన నాయకులు, జనసైనికులు తమవంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కష్ట కాలంలో బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న వారికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ధన్యవాదాలు తెలిపారు.

### వర్జినీయా జనసైనికుల సహాకారంతో పాలకొల్లు క్వారంటైన్ లో 800 మందికి నాణ్యమైన ఆహారం అందజేత

( మొదటి పేజీ )

అని చెప్పారు. కరోనా కష్టకాలంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి సేవలు చేశామని, అలాగే కరోనా బాధితులకి అండగా దాదాపుగా 600 ఆక్సిజన్ సిలెండర్లను రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని కో ఆర్డినేటర్ నళిని పోలిశెట్టి గారు మాట్లాడుతూ గతంలో కూడా మేము పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, ఈసారి కోవిడ్ కారణంగా సామాజిక కార్యక్రమాలు సామాజిక దూరం పాటిస్తూ చేశామని, అలాగే ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందించిన వర్జీనీయా జనసైనికురాలు మాధురి బల్ల గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### జనసేనాని జన్మదిన సందర్భంగా 500 మందికి అన్నదానం నిర్వహించిన ఎన్నారై జనసైనికుడు రాజేష్ కల్లేపల్లి



నల్గొండ ( జనస్వరం ) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా విదేశాల్లో ఉంటూ స్వదేశం మీద ప్రేమతో NRI టీమ్ రాజేష్ కల్లేపల్లి గారు తెలంగాణలోని నల్గొండ జిల్లాలో చౌటుప్పల్ లో ఉన్న అమ్మ నాన్న అనాథ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ గారి పేరు మీదుగా 500 మందికి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు తోడుగా నిలిచారు. అక్కడి ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ రాజేష్ కల్లేపల్లి గారి మంచి మనసును అభినందిస్తూ, పవన్ కళ్యాణ్ గారిని దీవించారు. పవన్ కళ్యాణ్ గారి మీద 500 మందికి అన్నదానం చేయడం సంతోషకరం అని అన్నారు. ఇలాగే పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని రాజేష్ గారిని అభినందించారు.

## టెక్కలి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని జనసేన, బీజేపీ నాయకులు అధికారులకు వినతి



టెక్కలి ( జనస్వరం ) : కోటబొమ్మాళి మండలం తర్లీపేట పంచాయితీ నారాయణపురం గ్రామంలో 200 కుటుంబాలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా గ్రామ పర్యటనలో టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ గారి తీసుకురావడం జరిగింది. ఈ సమస్య పరిష్కారానికి ఈ భారతీయ జనతా పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంతు ఉదయ్ భాస్కర్ గారితో కలిసి ఉమ్మడిగా తర్లీపేట పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ కోటబొమ్మాళి మండల M.E.O గారికి ఈ రోజు ఈ తాగునీటి సమస్యను పరిష్కరించ వలిసిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి జనసేన ZPTC అభ్యర్థి చిన్నారెడ్డి, జనసేన శ్రీకాకుళం పార్లమెంటరీ అధికార ప్రతినిధి ముడిదాన రాంప్రసాద్, కోటబొమ్మాళి MPTC-2 అభ్యర్థి పల్లి కోటేశ్వరరావు, చంటి, అంగ అప్పన్న, గేదెల చిరంజీవి, సైన జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## దర్శిలో జనసేనాని జన్మదిన వేడుకలలో వికలాంగురాలకు కుట్టు మిషన్ అందించిన జనసైనికులు



దర్శి ( జనస్వరం ) : ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను జనసేన కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారీ కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దర్శి కాప్స్ రాక్స్ టీమ్ వారు ఒక వికలాంగురాలికి కుట్టు మిషన్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, కాప్స్ రాక్స్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జనసేవలో భాగంగా పలు వృద్ధఆశ్రమాలలో సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఇర్షాద్, జడల వెంకటేశ్వర్లు, మహేష్, కోటి, సాయి, కొండ, సత్య, జనసేన కార్యకర్తలు, కాప్స్ రాక్స్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనాని జన్మదిన వేడుకలు



కదిరి ( జనస్వరం ) : కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా ఎటువంటి రోడ్డు సదుపాయం లేని పులింజల వారి పల్లి గ్రామానికి రోడ్డు లేనందువలన ఆ గ్రామానికి రోడ్డు ఏర్పాటు చేసుకునేందుకు ఆ గ్రామస్థులకు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

## కరోనాతో కళ చెదిరిన చేనేత ! చేనేతన్నకు కష్టకాలం : రేఖగౌడ్



ఎమ్మిగనూరు ( జనస్వరం ) : ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో ప్రభుత్వం చేనేతలను అన్నివిధాలుగా ఆదుకోవాలని లేకపోతే చేనేత కళనే కనుమరుగయ్యే ప్రమాదముందని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ఆందోళన వ్యక్తంచేశారు. ఎమ్మిగనూరు పట్టణములోని ఎస్,యం,టి కాలనీలోని చేనేత కార్మికుల సమస్యలను మరియు వారు చేస్తున్న చేనేత మగ్గాలను అడిగి తెలుసుకున్నారు. రేఖగౌడ్ మాట్లాడుతూ వృత్తినే నమ్ముకొని కొనేళ్లుగా జీవనం చేస్తున్న వారికి కరోనా అల్లకల్లోలం లేపిందని నమ్ముకున్న వృత్తిని వదులుకొని బ్రతుకుజీవుడా అంటూ పొట్టకూటికోసం వ్యవసాయ కూలిపనులకు వెళుతున్నారని అన్నారు. కూలీ పనులతో చేతులు మొద్దుబారి పట్టదారం చేతికి చిక్కడం లేదని చేనేత కార్మికులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. కరోనా మహమ్మారి అన్ని రంగాలతో పాటు చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని వారి జీవనాదారాన్ని అతలాకుతలం చేసిందని వారు తయారుచేసిన చీరలు అమ్ముకునే పరిస్థితి లేక కుటుంబాన్ని పస్తులు ఉంచలేక తరతరాలుగా వస్తున్న వృత్తిని విడి ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకుంటున్నారని చేనేతను కేవలం వ్యాపారంగా మాత్రమే చూడకుండా కళగా గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి కరోనా సమయాల్లో 6 నెలలకు నెలసరి వేతనంలా అందించాలని డిమాండ్ చేశారు.

### జనసేనాని జన్మదిన సందర్భంగా కూలీ పనికి వెళ్తూ పోగు చేసుకున్న డబ్బులతో వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ చేసిన 60 ఏళ్ల సరస్వతి

( మొదటి పేజీ తరువాయి )

జన్మదిన సందర్భంగా నేను కూడా ఏదైనా చేయాలని నేను రోజూ కూలి పనికి వెళ్తూ సంపాదించిన డబ్బులతో గొట్లూరులోని అనాధ ఆశ్రమంలో వున్న వృద్ధులకు పంపిణీ చేయడం జరిగింది. నేను చేసే ఈ కార్యక్రమం గురించి ధర్మవరం జనసేన ఇంచార్జ్ మధుసూధన్ రెడ్డి గారు తెలుసుకొని ఆయన చేతుల మీద ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జనసేన ఇంచార్జ్ మధుసూధన్, అనాధ ఆశ్రమ నిర్వాహకులు, జనసైనికులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ఖమ్మం ( జనస్వరం ) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఖమ్మంలో జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ సేవా సమితి నాయకులు, చిరంజీవి గారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్ సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు చిరంజీవి గారి సీనియర్ అభిమాని Md. సాధిక్ అలీ, పవన్ కళ్యాణ్ సేవ సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శుల గద్దం మహేష్ , సూరజ్ కిరణ్, తదితరుల ఆధ్వర్యంలో వృధాశ్రమంలో అన్నదానం, మరియు జన్మదిన కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు Md. సాధిక్ అలీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవం ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అభిమానులు ఘనంగా జరుపుకున్నారని, వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అదేవిధంగా ప్రతి పుట్టినరోజున అభిమానులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసేవారమని కరోనా మహమ్మారి వల్ల ఈ సారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయలేదని తెలిపారు. జన్మదినవేడుకల్లో భాగంగా చిత్తూరు జిల్లాలో ఫ్లెక్సీ కడుతూ చనిపోయిన మరియు వరంగల్ నుండి పరకాల్ వెళుతూ యాక్సిడెంట్ కు గురై చనిపోయిన అభిమానులకు సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మిరియాల జగన్, సూరజ్ కిరణ్, బందారు రామకృష్ణ, గౌరిశెట్టి వినోద్, శ్రీను, లక్ష్మణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆముదాలవలసలో జనసేనాని జన్మదినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన జనసైనికులు



ఆముదాల వలస ( జనస్వరం ) : కొర్లకోట గ్రామంలో పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల లో భాగంగా రేపటి తరం యువత, నేటి తరం యువతతో కలిసి కొన్ని మొక్కలు నాటటం జరిగింది. గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా అధ్యక్షుల వారి పుట్టిన రోజులోపు నియోజకవర్గ వ్యాప్తముగా కొన్ని వందల మొక్కలు నాటటానికి శ్రీకారం చుట్టామని అని జనసేన నాయకులు అన్నారు

### చెల్లెమ్మ శుభాకాంక్షలు... అన్నయ్య తరుపున సహాయం.

( మొదటి పేజీ తరువాయి )

తను డిగ్రీలో 80% మార్కులతో మెరిట్ విద్యార్థిని. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని కలిశారు. వికలాంగురాల కోటాలో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఆ జాడ లేదు. మన రాష్ట్ర గవర్నర్ గారిని కూడా కలిసింది. ఈ కరోనా కష్ట కాలంలో తాను ఉపాధి హామీ పథకం పనికి కూడా వెళ్లింది. ఈ విషయాన్ని స్థానిక జనసేన కార్యకర్తలు జనసేన వీరమహిళ శ్రీ కాంతి శ్రీ గారి దృష్టికి తీసుకు వచ్చారు. శ్రీ కాంతి శ్రీ గారు తనకు కరోనా కష్టకాలంలో నిత్యావసర సరుకులు అందించారు. తన ఆత్మవిశ్వాశాన్ని తెలుసుకున్న కాంతి శ్రీ గారు తనకు జీవనోపాధి కలిగించడానికి జూలై నెలలో లేడీస్ కార్నర్ పెట్టించారు. తన స్వహస్తాలతో సొంతంగా జీవనోపాధి కలిగేలా ఆదుకున్నారు. అంతే కాకుండా జనసైనికులు కూడా తమ వంతుగా సహాయం చేసి ఆ చెల్లెమ్మను ఆదుకోవడాన్ని సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువ ఎత్తుతున్నాయి.

### జనసేన పార్టీ తరుపున పంపిణీ చేసిన ఆక్సిజన్ సిలెండర్లు

( మొదటి పేజీ తరువాయి )

శ్రేణులు, అభిమానులు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు ఎన్.ఆర్.ఐ. విభాగం, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న జనసైనికులు కూడా తమవంతు సహకారం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కోవిడ్ రోగులకు ప్రాణ వాయువు అందించే ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంతో ముందు తీసుకువెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు జన్మదినోత్సవం సందర్భంగా రెండో విడతగా 280 ఆక్సిజన్ సిలెండర్లను అందించారు. ఆక్సిజన్ దొరకని పరిస్థితుల్లో ఒక్క కొవిడ్ రోగి ప్రాణం కూడా పోరాదు అన్న లక్ష్యంతో జనసేన పార్టీ ముందుకు వెళ్తోంది. ప్రభుత్వ కోవిడ్ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్ల కొరత కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి జనసేన శ్రేణులు రూపం ఇచ్చాయి. ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లాల్లో జనసేన నాయకులు, జనసైనికులు బహుముఖమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆత్మకూరు ప్రధాన సమస్యలను పట్టించుకోండి : గునుకుల కిషోర్



ఆత్మకూరు ( జనస్వరం ) : ఆత్మకూరు నియోజకవర్గంలో సమస్యలు మెండుగా ఉన్నా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పట్టించుకోక ఏళ్లు గడిచినా అభివృద్ధికి నోచుకోని మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గాన్ని సమస్యలను పరిష్కరించి ఆర్థికంగా అభివృద్ధి పరచాలని సెప్టెంబర్2 జనసేనాని జన్మదినం రోజు నుండి రైజ్ యువర్ వాయిస్ అనే నినాదంతో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి పాద నడకన వచ్చిన నళిశెట్టిశ్రీధర్ గారిని, జనసేన పార్టీ జిల్లా చెన్నారెడ్డిమనుక్రాంత్ గారి తరపున వారిని ఆహ్వానించి కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు గునుకుల కిషోర్ గారు. ఆత్మకూరు జనసేన పార్టీ ఇన్చార్జ్ నళిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గం ప్రధాన సమస్యలైన, ఆత్మకూరు ప్రత్యేక జిల్లా సాధన, సోమశిల జలాశయం నిఖర జిలాలలో ఆత్మకూరు నియోజకవర్గానికి సరైన హక్కులు, ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకం సత్వర పూర్తికి నిధుల మంజూరు, నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే మార్గం భూసేకరణ మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా, తన వంతు నిధులు మంజూరు, సంగం బ్యారేజీ బ్యాక్ వాటర్ నుండి సంగం, ఏ. ఎస్. పేట,చేజర్ల మండలాలకు సాగునీటి సదుపాయం, చుక్కల భూముల సమస్యకు సుమోటోగా పరిష్కారం, పారిశ్రామికంగా నిర్లక్ష్యానికి గురైన ఆత్మకూరులో పరిశ్రమల ఏర్పాటు తద్వారా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన మొదలగు సమస్యల సాధన కొరకు,ఆత్మకూరు నుండి నెల్లూరు వరకు పాదయాత్ర జనసేన పార్టీ ఆధ్వర్యంలో 3రోజుల పాటు నిర్వహించి ఈ రోజు నెల్లూరు చేరుకొని జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సహృదయంతో స్పందించిన కలెక్టర్ గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.ఈ కార్యక్రమంలో మూడు రోజులపాటు నాతో పాదయాత్రలో పాల్గొన్న ప్రతి జన సైనికుడికి పాదాభివందనం చేస్తున్నాను మరియు ఈ పాదయాత్రను సాదరంగా ఆహ్వానించిన నెల్లూరు జిల్లా పార్టీ నాయకులు శ్రీ గునుకుల కిషోర్ గారికి కొట్టే వెంకటేశ్వర్లు గారికి టోనీ బాబు గారికి ఈ సందర్భంగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## జనసైనికుల ఆధ్వర్యంలో పెదపాడులో జనసేనాని జన్మదినోత్సవ, సేవా కార్యక్రమాలు



దెందులూరు ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవ వారోత్సవాలను జనసైనికుల ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడులో కార్యక్రమాలను జనసైనికులు నిర్వహించారు. పెదపాడులోనిపేదలకుదుప్పట్లుపంపిణీచేయడం జరిగింది.ఆతర్వాతజనసేనసిద్ధాంతాలలోముఖ్య అంశమైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు గారితో కలసి మొక్కలు నాటడం జరిగింది. మెంటే సౌజన్య గారు మాట్లాడుతూ జనసేనాని జన్మదినోత్సవాల సందర్భంగా కుప్పంలో జరిగిన ప్రమాదంలోముగ్గురుజనసైనికులుమరణించడం బాధాకరం, మిగిలిన 4 గురు తొందరగా కోలుకోవాలని, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని అన్నారు. ఇక్కడ నిర్వహించే కార్యక్రమాలకు హైదరాబాదు నుంచి వచ్చిన సాగర్ పల్నాటి, వెంకట సుధాకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యానర్లలో ఫోటో వేసి ఆహ్వానిస్తే వచ్చి పోయే నాయకులు వీళ్ళను చూసి సిగ్గు పడాలి అన్నారు. అలాగే ఏపూరు గ్రామంలో పేదలకు దుప్పట్లు పంచి, కో – ఆర్డినేటర్ గేదెల నరేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీపతి కుటుంబానికి 4.44 లక్షలు ఆర్థిక సహాయంచేసిన కొత్తపేట జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

కలిగినప్పుడు ఆపద సమయాల్లో ఎప్పుడూ ముందుంటారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రౌతు ఈశ్వరరావు, చిక్కం శివాజీ నాయుడు, యర్రంశెట్టి రామ్మోహనరావు, jp, రామారావు, తోట స్వామి, బందారు బాబి, కంఠంశెట్టి సత్యప్రసాద్, వీధి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలి: జనసేన బాడిశ మురళీకృష్ణ



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ బృందం జగ్గయ్యపేట పట్టణంలోని వృత్తిని కొనసాగించుకుంటున్న చర్మకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాడిశ మురళీకృష్ణ మాట్లాడుతూ కరోనా కారణంగా లాక్ డౌన్ సమయంలో జనసంచారం లేకపోవడంతో ఉపాధి లేక కుటుంబాలు గడవడం చాలా ఇబ్బంది గా ఉంటుందని ప్రభుత్వం నుంచి వారికీ కూడా కొంత ఆర్థిక సహాయం అందించాలని బాడిశ మురళీకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చెప్పులు కుట్టుకునే వారికి జీవనోపాధి అది తప్ప వారికి ఇంకేమీ తెలియదని, అలాగే ఆ సంస్కృతిని రక్షించాలని ప్రేయభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమ లో జనసేన నాయకులు కొర్రపాటి గోపీచంద్, రామారావు, సాయి, వెంకట్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మలేసియా జనసైనికులు జనసేన పార్టీకి 70 వేల రూపాయల ఆర్థిక సహాయం




న్యూస్ (జనస్వరం) : అభిమానానికి హద్దులు ఉండవు. తమ అభిమానించే నాయకుడు ఎక్కడ ఉన్నా, అభిమానులు ఎక్కడ ఉన్నా వారి మీద అభిమానం తగ్గదు. అయితే మలేసియాలో ఉన్న జనసైనికులు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి టీమ్ అంతా కలిసి జనసేన పార్టీకి డొనేషన్ ఇచ్చారు. 39 మంది జనసైనికులు ఒక గ్రూపుగా ఏర్పడి 70 వేల రూపాయలను జనసేన కు డీడీ రూపంలో ఇవ్వనున్నారు. ఈ విషయం తెలిసిన జనసేన నాయకులు, జనసైనికులు వారిని అభినందిస్తున్నారు. విదేశాలలో ఉంటూ కూడా జనసేన పార్టీ కోసం, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానం తగ్గలేదు అన్నారు.

## విశాఖపట్నంలో టీమ్ JCF ఆధ్వర్యంలో ఘనంగా జనసేనాని వేడుకలు



విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినం సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం(పారిశ్రామిక ప్రాంతం) పరిధి లో ఉన్న 7వార్డ్ ల GVMC ఫ్రంట్ లైన్ వర్కర్స్ 300 మందికి నాణ్యమైన నిత్యావసరాల సరుకులు పంపిణీ పంపిణీ కార్యక్రమం టీమ్ JCF ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జనసేన సిద్ధంతాలు నచ్చి ఈరోజు ఎంతో మంది యువత తన అడుగు జాడలో నడుస్తున్నారన్నారు. ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసైనికులు ముందు ఉంటారని, కరోనా విపత్కర సమయంలో కూడా శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రటరీ శివశంకర్ గారు, పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ గారు, సతీష్ వేమన రెడ్డి గారు, పీలా రామకృష్ణ గారు, జనసేన నాయకులు, జనసైనికులు, టీమ్ JCF సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### జనసేన కుటుంబ సభ్యులను కోల్పోయాం

చిత్తూరు జిల్లా కదిరిఓబనపల్లె క్రాసు దగ్గర మంగళవారం రాత్రి చోటు చేసుకున్న దుర్ఘటనలో జనసేన కుటుంబం ముగ్గురు సభ్యులను దూరం చేసుకోవడం అత్యంత బాధాకరం. ఫ్లెక్సీ పెడుతుంటే విద్యుత్ షాక్ తగిలి శ్రీ సోమశేఖర్, శ్రీ రాజేంద్ర, శ్రీ అరుణాచలం దుర్మరణం పాలయ్యారు అని తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను. శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై అత్యంత అభిమానంతో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి అనుకున్న ఆ కార్యకర్తలు ఈ విధంగా మృతి చెందడం విషాదకరం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాదం నుంచి కోలుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ఇవ్వాలి. ఆ జనసైనికుల కుటుంబాల గురించే శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆలోచిస్తూ ఆవేదన చెందుతున్నారు. శ్రీ సోమశేఖర్, శ్రీ రాజేంద్ర, శ్రీ అరుణాచలం మన జనసేన కుటుంబంలో సభ్యులు. ఆ ముగ్గురి కుటుంబాలకు జనసేన నాయకులం అన్ని విధాలా అండగా నిలుద్దాం. ఈ ప్రమాదంలో శ్రీ హరికృష్ణ, శ్రీ పవన్, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అరుణ్ క్షతగాత్రులయి చికిత్స పొందుతున్నారు. వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను.

### సేవా కార్యక్రమాల నిర్వహణ జనసైనికులు, వీర మహిళలు, అభిమానుల గొప్పదనమే

ఇప్పుడున్న ఆరోగ్య విపత్కర పరిస్థితుల్లో జనసేన శ్రేణులు, నాయకులు, అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో విలువైనవనీ... వారు తమ అభిమానాన్ని వ్యక్తం చేసేందుకు సామాజిక సేవా మార్గాన్ని ఎంచుకోవడాన్ని ఎప్పటికీ మరచిపోను అన్నారు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. మంగళవారం పార్టీ మీడియా విభాగంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనసైనికులు, నాయకులు, వీర మహిళలు, అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా కోవిడ్ ఆసుపత్రులకు ఆక్సిజన్ సిలిండర్ కిట్లు వితరణ చేశారు. ఈ సేవా కార్యక్రమాల వివరాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ బృహత్ సేవా కార్యక్రమంపై స్పందించమని కోరారు. ఇందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ విధంగా స్పందించారు. సహజంగా ఎవరైనా పుట్టిన రోజు అంటే ఆడంబరంగా వేడుకలు చేసుకొంటారు. వారికి తోచిన స్థాయిలో వేడుకలు జరుపుకుంటారు. మీరు అందుకు భిన్నంగా వేడుకలకు దూరంగా ఉంటారు. ఇందుకు ఏమైనా కారణాలు ఉన్నాయా? ప్రత్యేకించి కారణాలు ఏమీ లేవు. చిన్నప్పటి నుంచి అలవాటు లేదు. చిన్నప్పుడు ఒకటి, రెండు సందర్భాల్లో స్కూల్లో చాక్లెట్లు పంచినట్లు గుర్తు. తర్వాత అన్నయ్య దగ్గరకు వెళ్లడం... అటు నుంచి ఇటు రావడం ఈ ప్రక్రియలో పుట్టిన రోజుని నేను, నాతోపాటు మా ఇంట్లో వాళ్లు కూడా మరిచిపోయేవారు. రెండు రోజుల తర్వాత ఇంట్లో ఎవరికో ఒకరికి గుర్తొచ్చేది. గుర్తొచ్చినప్పుడు మా వదిన డబ్బులు ఇస్తే పుస్తకాలు కొనుక్కునవాడిని. అంతకుమించి ప్రత్యకంగా జరుపుకోవడం అలవాటు లేదు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత స్నేహితులు, నిర్మాతలు పుట్టిన రోజు వేడుకలు చేసే ప్రయత్నం చేస్తే ఇబ్బంది అనిపించింది. కేక్ కట్ చేయడం, ఆ కేక్ తీసుకొచ్చి నా నోట్లో పెట్టడం ఎబ్బెట్టుగా అనిపించి మానేశాను. అంతే తప్ప ప్రత్యేకంగా వేరే కారణాలు ఏమీ లేవు.

మీ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసైనికులు, అభిమానులు, వీర మహిళలు సేవా వారోత్సవాలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా తొలి రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు 341 ఆక్సిజన్ సిలిండర్ కిట్లు అందజేశారు. అలాగే చాలా చోట్ల రక్తదాన శిబిరాలు, పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీర మహిళ విభాగం సభ్యులు వన సంరక్షణ కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే మీకు ఏమి అనిపిస్తోంది..? నా గురించి నేను పెద్దగా ఆలోచించను. అలాగే ఎక్కువగా ఊహించుకోను. నెల్లూరులో పెరుగుతున్నప్పుడు ఎలాంటి మధ్యతరగతి ఆలోచన దృక్పథంతో ఉన్నానో... ఇప్పటికి అదే విధంగా జీవిస్తున్నాను. నన్ను లక్షలాది మంది అభిమానించడం, అదరించడం చూస్తుంటే నాకే ఆశ్చర్యంగా ఉంటుంది. సుస్వాగతం సినిమా రిలీజ్ అయినప్పుడు థియటర్‌లో ఫంక్షన్ ఉంది తప్పకుండా రావాలంటే ఇబ్బంది పడుతూనే కర్నూలు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాకా రోడ్ షో చేస్తూ తీసుకెళ్తాం అన్నారు. దేనికి అని అడిగాను. మిమ్మల్ని చూడటానికి జనం చాలా మంది వచ్చారు అని చెప్పారు. నన్ను చూడటానికి ఎవరొస్తారు అనుకున్నాను. ఆ వాహనం ఎక్కేటప్పటికీ దారి పొడువునా విపరీతమైన జనం ఉన్నారు. వీళ్లందరు నన్ను చూడటానికే వచ్చారా అనుకున్నాను. నాకు అప్పుడే అనిపించింది వాళ్లకు నాకు మధ్య పెద్ద తేడా లేదు. వాళ్లు అటువైపు ఉన్నారు... నేను ఇటువైపు ఉన్నాను అంతే అని. అటువంటి ఆలోచనా విధానం వచ్చింది తప్ప నన్ను ప్రత్యేకంగా చూస్తున్నారనే ఆలోచన విధానం ఎప్పుడు లేదు. నా ప్రమేయం లేకుండా నా పుట్టిన రోజును పురస్కరించుకొని సేవా వారోత్సవాలు చేస్తున్నారంటే అది జన సైనికులు, వీర మహిళలు, అభిమానుల గొప్పతనం. వారికి నా తరపున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఒక వ్యక్తి మీద ఉన్న అభిమానం సమాజానికి ఉపయోగపడితే నిజంగా చాలా తృప్తిగా ఉంటుంది. ఇందుకు భగవంతుడికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

### మీ అభిమానానికి కృతజ్ఞతలు

దేశ ప్రజలు కోవిడ్ -19 మహమ్మారి భయంతో చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. ఈ మాయదారి రోగం ఎవరిని కబళిస్తుందో అని బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. చేతి వృత్తులవారు, చిరు వ్యాపారులు, ఏరోజుకా రోజు సంపాదించుకునే కార్మిక కర్షకులు, అల్పాదాయ వర్గాలవారు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసేవారు ఆర్థికంగా అణగారిపోతున్నారు. ముందు వరుసలో ఉండి కోవిడ్ పై పోరాటం చేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఇతర ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. మన ముందు ఉన్న పరిస్థితి ఇంత అందోళనకరంగా ఉంది. స్వల్ప స్థాయిలో సాయం చేయడం తప్ప ఎవరూ ఏమీ చేయలేని నిస్సహాయత. ప్రజల క్షేమాన్ని కోరి భగవంతుణ్ణి ప్రార్థించడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. ఇటువంటి నేపథ్యంలోనే చాతుర్మాస్య దీక్షను ఆచరిస్తున్నాను. ఈ దీక్ష ప్రతి ఏటా చేస్తున్నదే అయినా ఈసారి చేస్తున్న దీక్ష కరోనా మహమ్మారి నుంచి ప్రజలను కాపాడమని భగవంతుణ్ణి వేడుకోవడానికే.. ఈ తరుణంలో వచ్చిన నేటి నా పుట్టినరోజు నాడు శుభాకాంక్షలు స్వీకరించడానికి కూడా మనస్సు సన్నద్ధంగా లేదు. అయినప్పటికీ నా మీద ప్రేమ, అభిమానం, వాత్సల్యంతో ఎంతోమంది శ్రేయోభిలాషులు, రాజకీయ నేతలు, హితులు, సన్నిహితులు, బంధువులు, సినీ తారలు, సినిమా టెక్నీషియన్లు, జనసైనికులు, అభిమానులు అనేకమందినా మీద వారి వాత్సల్యం, అభిమానం, ప్రేమానురాగాలు వ్యక్తం చేస్తూ వివిధ రూపాలలో శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ పేరు పేరునా వినయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యంగా రాజ్యాంగ పదవులలో వున్నవారు, ప్రజాప్రతినిధులు తమ దీవెనలు అందచేశారు. వారికి నా ధన్యవాదాలు. మీ ప్రేమాభిమానాలు నా బాధ్యతను మరింత పెంపొందించాయి. కరోనా ఈ బాధలు తొలగిపోయి సాధారణ పరిస్థితులు ఏర్పడిన వెంటనే ఎప్పటిలాగే మీ అందరి ముందుకు వస్తానని తెలియచేస్తున్నాను.

### కోవిడ్ రోగులకు జనసేన ప్రాణవాయువు. కొనసాగుతున్న ఆక్సిజన్ సిలిండర్ల పంపిణీ

వేడుకలకు దూరంగా... కరోనా బాధితులకు అండగా అంటూ ప్రారంభమైన జనసేన పార్టీ జనసేవా కార్యక్రమం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం ప్రాణం పోయిన తర్వాత రూ. 15 వేలు ఇస్తే, మేం ప్రాణాలు పోసేందుకు, రూ. 10 వేలు వ్యయంతో ఆక్సిజన్ సిలెండర్లు ఇస్తాం అని జనసేన నాయకులు, శ్రేణులు, అభిమానులు ముందుకు వచ్చారు. ఆగస్ట్ 27న మొదటి విడతగా 341 ఆక్సిజన్ సిలిండర్లను అన్ని జిల్లాల్లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రులకు, కోవిడ్ కేంద్రాలకు అందించారు. ఈ ప్రాణవాయువు అందించే కార్యక్రమాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు జన్మదినం సందర్భంగా బుధవారం కూడా కొనసాగించారు. ఈ కార్యక్రమానికి స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు ఎన్.ఆర్.ఐ. విభాగం, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న జనసైనికులు కూడా తమవంతు సహకారం అందించారు. ఆక్సిజన్ దొరకని పరిస్థితుల్లో ఒక్క కొవిడ్ రోగి ప్రాణం కూడా పోరాదు అన్న లక్ష్యంతో జనసేన పార్టీ ముందుకు వెళ్తోంది. ప్రభుత్వ కోవిడ్ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్ల కొరత కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి జనసేన శ్రేణులు రూపం ఇచ్చాయి. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లాల్లో జనసేన నాయకులు, జనసైనికులు బహుముఖమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



## జనసైనిక్ పంచ్

**శ్రీ కూసుం పూడి శ్రీనివాసు** ( రాష్ట్ర అధికార ప్రతినిధి )

» మా నాయకుడు భుజానికెత్తుకొని వాగుని దాటించడు... ఈత కొట్టడం నేర్పిస్తాడు.

» “కోర్టులు అత్యుత్సాహంతో కేసులు వేసిన వారికి మొట్టికాయలు వేస్తున్నాయి”. ఈ వాక్యంలో ‘అత్యుత్సాహం’ చూపిస్తున్నది కోర్టులా, కేసులు వేసిన వారా?

### నా హితైషులైన సినీ పాత్రికేయులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

సెప్టెంబర్ 2... నా జన్మదినం సందర్భంగా సినీ, మీడియా మిత్రులెందరో సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సినిమా ఇందచార్జెస్, విలేకర్లు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, వెబ్ మీడియా నిర్వాహకులు, పాత్రికేయులు ప్రత్యేక కథనాల ద్వారా గ్రీటింగ్స్ చెప్పారు. అందరికీ మనస్ఫూర్తిగా నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నా సినీ ప్రస్థానం... మైలురాళ్ళను ప్రస్తావిస్తూ సాగిన వ్యాసాలు, కథనాలు, రాబోతున్న చిత్రాల వివరాలను పాఠకులకు, వీక్షకులకు తెలియచేయడం నన్నెంతో సంతోషపరచింది. ఒకసారి నా ప్రయాణాన్ని గుర్తు చేశారు. కష్టాల్లో ఉన్న జనం గళంగా జనసేన నిలుస్తోంది ప్రజాక్షేత్రంలోనే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నాను. నేను ప్రజా జీవితంలో ఉన్నా తమవాడిగాభావించి నా అభిమానులకు, సినీప్రియులకు కనువిందు చేశారు.

### గురుదేవుళ్లందరికీ నమస్సుమాంజలి

శిష్యుల పురోభివృద్ధిలోనే తమ విజయాన్ని చూసుకొని మురిసిపోతారు ఉపాధ్యాయులు. మన దేశ సంప్రదాయంలోనే గురుదేవుళ్ళకు ఉత్కృష్టమైన స్థానం ఉంది. తల్లితండ్రుల తరవాత స్థానం గురువుకే ఇచ్చారు. మన దేశం తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి అయిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సెప్టెంబర్ 5వ తేదీన మనమంతా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటాం. ఈ సందర్భంగా నా గురుదేవుళ్ళకు... ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో ఉన్నవారందరికీ హృదయపూర్వక నమస్సుమాంజలి తెలియచేస్తున్నాను ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చిన శ్రీ రాధాకృష్ణన్ గారు మన దేశంలో విద్యా సంస్కరణలు చేపట్టాలని అభిలషించారు. శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థల్లో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. కేంద్రం ఆమోదించిన ‘జాతీయ విద్యావిధానం’ ఫలాలు అందరికీ అందేలా చేయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర కానుంది. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరినీ సమున్నతంగా గౌరవించుకోవడం అందరి బాధ్యత. కరోనా విపత్తు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్నవారి జీవితాలపై ప్రభావం చూపించింది. ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల్ని ఆదుకొనేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి.

## పవన్ కళ్యాణ్ గారి జన్మదిన దినోత్సవ సందర్భంగా మందులు పంపిణీ చేసిన మల్లాయి చిట్టూరు గ్రామ జనసైనికులు



కృష్ణా ( జనస్వరం ) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, ఘంటసాల మండలంలోని మల్లాయి చిట్టూరు గ్రామంలోని జనసైనికులు, సెప్టెంబర్ 2 జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా, గ్రామం లోని ప్రజలు అందరికీ విటమిన్ -C మరియు మల్టీవిటమిన్ టాబ్లెట్స్ ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం కోవిడ్ -19 వైరస్ వలన ప్రజలు బయపడుచున్న సందర్భంలో, కరోనా వైరస్ ను తట్టుకోవటానికి, మనిషిలోని ఇమ్మ్యూనిటి పవర్ తగ్గకుండా ఉండటం కోసం అందరికీ ఈ మందులు ఇవ్వటం జరిగింది. జనసైనికులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలలో భాగంగా అనవసరపు దుబారా ఖర్చులు పెట్టకుండా, పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి స్ఫూర్తితో యువత నడుము బిగించి ఒక మంచి కార్యక్రమం చెయ్యటం చాలా సంతోషంగా ఉన్నది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కూడ చేయటం జరుగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఆవుల వేణు, గుత్తి శ్రీనివాస్, గుత్తి గణేష్, చింతల సురేష్, కొల్లు సుకుమార్, చింతల దానియేలు, గుత్తి శివ అవినాష్, పంద్రాజు అంకబాబు, నరహరశెట్టి గోపి, గుత్తి నవీన్, వీరమహిళలు గరికపాటి వైశాలి, ఆవుల లక్ష్మి పాల్గొన్నారు.

## ఏ. నారాయణపురంలో ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు, జెండా ఆవిష్కరణ



అనంతపురం ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు, అలాగే జెండా ఆవిష్కరణ అనంతపురం రూరల్ ఏ. నారాయణపురంలో ఘనంగా జరిగాయి. ఏ.నారాయణపురం ఇంచార్జ్ జక్కిరెడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, కేకు కట్ చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వస్తోంది అంటే మాకు ఒక పండగలా చేసుకుంటాం అని రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చిన జనసేన పార్టీ గుర్తుకు వస్తోంది అని తెలియజేశారు. అలాగే కరోనా బాధితులకి అండగా దాదాపుగా 600 ఆక్సిజన్ సిలెండర్లను రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఇంచార్జ్ టీసీ వరుణ్, అడ్వకేట్ జయరామి రెడ్డి, లీగల్ సెల్ మురళి, పొదిలి బాబూరావు, బార్ శీనా, వల్లంశెట్టి రమణ, అవుకు విజయ కుమార్, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవాలకు మేము సైతం... అండగా....




న్యూస్ ( జనస్వరం ) : జనసేనాని పుట్టినరోజు సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ కూడా పర్యావరణ పరిరక్షణలో భాగమే అంటూ వాటి దాహార్తి తీర్చడానికి వెంకట్రామన్నగూడెం అడవి రహదారికి ఇరువైపులా 10 నీళ్లకుండీలను ఏర్పాటుచేసిన తాడేపల్లిగూడెం వీరమహిళ శ్రీమతి మధులత గారు. తను మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలలో ముఖ్యమైన అంశం పర్యావరణ పరిరక్షణ చాలా నాకు ఇష్టమైన అంశం అని అన్నారు. ఈ కరోనా విపత్కర సమయంలో, మానవాళికే బతుకుదెరువు కష్టంగా మారింది అని, అలాంటప్పుడు మూగజీవాలకు కూడా ఆహారం, నీరు అందక చనిపోవడం బాధాకరం అనిపించింది. అందుకే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జనసేనాని జన్మదిన సందర్భంగా యాచకులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేసిన జనసైనికులు




శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం పరిసరాల్లో నివాసం లేని దేవాలయుల దగ్గర నివసిస్తున్న ఓ 50 మంది బిచ్చగాళ్లకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగన్నాథపురం జన సైనికులు అందరూ కలిసి వాళ్ళకి మద్యాహ్నం ఆహారం ఇవ్వటం జరిగింది. రానున్నది వర్ష కాలం కావటంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది అని గ్రహించి వాళ్ళకి దుప్పట్లు పంపిణి చేయటం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని జన్మదిన సందర్భంగా కరోనా ఫ్రంట్ వారియర్స్ ను సన్మానించిన సీతానగరం జనసైనికులు



సీతానగరం ( జనస్వరం ) : జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా కరోనా కష్ట కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా అత్యుత్తమ సేవలు అందిస్తున్న మన Dr. జగన్ గారికి(సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) మరియు Dr. నీలిమా గారికి (పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) వీరి ఇరువురికి జనసేనాని ఆకాంక్ష మేరకు చిరు సన్మానం చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్ గారు మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మేము చేసిన సేవను గుర్తించి సన్మానం చేసినందుకు, ఇలా సమాజానికి సేవ చేస్తున్న మా తోటి వారికి కూడా ఈ సన్మానం అంకితం అని పేర్కొన్నారు.

## సాయం కోసం ఎదురుచూపు....



న్యూస్ ( జనస్వరం ) : శోభన్ గిరి వయస్సు వయస్సు 40 సంవత్సరాలు. 4 సంవత్సరాల క్రితం మెదడులో రక్తం గడ్డ కట్టి పక్షవాతం వచ్చింది. ఇతనికి 2 ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు. తన కుటుంబ పోషణ మొత్తం తన భార్య చూసుకొంటోంది. గత నాలుగు సంవత్సరాలుగా రోజుకి 14 టాబ్లెట్స్ వేసుకోవడం వలన శరీరం సహకరించడం లేదు. ఎవరైనా ఆర్థికంగా సహాయం చేస్తే, ఏదైనా ఉపాధి కల్పిస్తే తన స్వంత కాళ్ళ మీద తాను సంపాదించే పని చేసుకుంటానని అంటున్నారు. స్వయం ఉపాధి కల్పించేలా ఆర్థికంగా సహకరిస్తే తన కుటుంబాన్ని పోషించుకుంటానని అంటున్నాడు. మీ వంతు సహకారం అందించి తగిన సహాయ తోడ్పాటు కాగలరని ఆశిస్తున్నాము.

ఈ కింది నెంబర్ ను సంప్రదించండి.

phone pe / google pe : 9177853823

Name : Pagadala Shobhan Giri

A/c no : 040310100234136

IFSC : ANBD0000403


జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl